క్లుప్తంగా

సాగులో అధిక దిగుబడులు సాధించాలి



ముదినేపల్లి రూరల్: రెండో పంటగా మినుము సాగు చేసే రైతులు అధిక దిగుబడులు సాధించాలని మండవల్లి సబ్ డివిజన్ ఏడీఏ జి.వెంకటమణి కోరారు. మండలంలోని బొమ్మినంపాడు, పెయ్యేరు రైతుభరోసా కేంద్రాల్లో మినుము సాగుకు 80 శాతం సబ్సిడీపై మినుము విత్తనాలు రైతులకు శుక్రవారం అందజేశారు. తుపాను వల్ల మినుము, వరి పంటలు దెబ్బతిన్న రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అపరాల విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ సహాయకులు విత్తనాల పంపిణీలో పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

మండవల్లి: మూడుతాళ్లపాడు ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ–2 ఎస్. రత్నసునాదం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పాఠశాలలో విద్యాబోధన, తదితర విషయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సీఆర్పీ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షష్ఠి ఉత్సవాలకు సహకరించండి

ముదినేపల్లి రూరల్ : ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలు విజయవంతం చేయడానికి స్థానిక ప్రజలు సహకరించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కోరారు. స్వామివారి షష్ఠి ఉత్సవాలు ఈ నెల 17 నుంచి 29 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.సింగరాయపాలెం, శ్రీహరిపురం, చేవూరు గ్రామాల ప్రముఖులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సహాయ కమిషనర్ నేల సంధ్య, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, స్థానిక ప్రముఖులు బోయిన రామరాజు, రంగిశెట్టి కొండా, గణేషుల సురేష్, వల్లభనేని వంశీ, ఆనందదాసు శివనాగేంద్ర, శీలం నరసింహారావు, మీగడ నెలబాలుడు, పేతు రాజా, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిన కిషోర్, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు పాల్గొన్నారు.

జయమంగళ సంతాపం



ప్రమాదానికి గంట ముందు అంగన్వాడీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సాబ్జీ (ఫైల్)

కైకలూరు: మృత్యువు ఒడికి చేరక ముందు ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ కైకలూరులో శుక్రవారం ఉదయం ఉల్లాసంగా, నవ్వుతూ సందడి చేశారు. ఏలూరు నుంచి కైకలూరు మీదుగా ఆయన ప్రయాణం కొనసాగింది. మార్గమధ్యలో కైకలూరు తాలూకా సెంటర్ తహసీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఆందోళన చేస్తున్నారు. ఆయన కారు దిగి వారిని పలకరించి నవ్వుతూ మాట్లాడారు. అక్కడి నుంచి బయలు దేరిన గంట వ్యవధిలోనే ఆయన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం వార్త తెలిసి అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానిక సహచర శాసన మండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాబ్జీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ధాన్యం నమూనాల సేకరణ

మొవ్వ/పామర్రు: మిచాంగ్ తుపాను ప్రభావంతో రైతులు నష్ట పోయిన నేపథ్యంలో పామర్రు మండలంజుఝువరం, మొవ్వ మండలం మొవ్వ, కూచిపూడి గ్రామాల్లో ఎఫ్‌సీఐ కేంద్ర బృందం పంట పొలాలను, దెబ్బతిన్న ధాన్యాన్ని పరిశీలించింది. మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, కంజ్యూమర్స్ ఎఫైర్స్ ప్రతినిధి వీనస్ ఆధ్వర్యంలో పంట నష్టాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా మొవ్వ గ్రామానికి చెందిన కౌలు రైతు శీలం రాంబాబుకు చెందిన 12 ఎకరాల పంటను, నందిపాటి వసంత కుమార్‌కు చెందిన 10 ఎకరాల పంటను పరిశీలించి ధాన్యం నమూనాలను సేకరించారు. నష్టం వివరాలను సేకరించిన బృందం తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో సివిల్ సప్లయిస్ ఇన్‌చార్జ్ డీఎం, ఉయ్యూరు ఆర్డీవో దాసి రాజు, ఎఫ్‌సీఐ మేనేజర్ ఈ రామ్ ప్రసాద్, సివిల్ సప్లయిస్ టెక్నికల్ అసిస్టెంట్ కోటి రెడ్డి ఉండగా వీరికి మొవ్వ తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఏవో కంచర్ల శివ కుమార్‌లు సహకరించారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శాస్త్రి

మొవ్వ: స్థానిక క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కేపీవీఎస్‌వీ ప్రసాద శాస్త్రి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా కొనసాగిన సుధాకర్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఇంటర్మీడియెట్ బోర్డులో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్‌గా విధులు నిర్వహిస్తూ మొవ్వ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా బదిలీపై వచ్చేశారు. ప్రిన్సిపాల్‌ను కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- పామర్రు 19, 20 వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాల పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు గ్రామంలోని 19, 20 వార్డుల్లో సచివాలయం–5 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ తిరిగి వారికి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీలను 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో పచ్చ చొక్కాల వారికే పథకాలు ఇచ్చేవారని, జన్మభూమి కమిటీలతో ప్రజలను నిలువునా దోచుకున్నారని విమర్శించారు. నేడు జగనన్న పాలనలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాల అందుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరొక సారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూప రాణి, వైస్‌ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కేతావతు కస్తూరి, ఉప సర్పంచ్ డి.బాల వెంకటేశ్వర రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నయముద్దీన్, ఏఎంసీ డైరెక్టర్లు కూనం పెద వెంకటరెడ్డి, సజ్జా సుబ్రమణ్యం, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, మండల తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై. రామకృష్ణ, ఏవో శివనాగరాణి, వార్డు మెంబర్లు నవుడులక్ష్మి, ఆరేపల్లి శ్రీహరి, మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, విజయవాడ కృష్ణా మిల్క్ యూనియన్ ట్రస్టు బోర్డు సభ్యుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు ఆరేపల్లి రాకేష్, పరసా కిషోర్, ఆరేపల్లి రాంబాబు, దేవిరెడ్డి భాస్కరరెడ్డి, బొమ్మారెడ్డి మాధవరెడ్డి, శేషురెడ్డి, ఆరుమళ్ల సుధాకర్‌రెడ్డి, ధనాల చిన్న తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్ సీఎం కావాలని కోరుతున్న ప్రజలు

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



అయ్యంకి(మొవ్వ): రాష్ట్ర చరిత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే చెందుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మొవ్వ మండలం అయ్యంకి గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గ్రామ ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అందించిన మొత్తాన్ని(రూ.22.06 లక్షలు) తెలిపే బోర్డుని సచివాలయం వద్ద ఏర్పాటు చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వానికి నేటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనించారని, మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రజలు పట్టం కట్టి.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, గ్రామ సర్పంచ్ నాగసబోయిన సునీల్, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, నాయకులు తాతా వీర దుర్గా ప్రసాద్, రాజులపాటి మురళీ. గ్రామ సచివాలయాల కన్వీనర్లు, పాలక మండలి సభ్యులు, పలుగ్రామాల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి మళ్లీ పట్టం కడదాం..

'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమం

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలో సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు మెండుగా ఉందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. సింగరాయపాలెంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగనన్న అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. తొలుత స్థానిక సచివాలయం వద్ద పార్టీ పతాకాన్ని సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయిన విమలరామరాజు, చేవూరు సర్పంచ్ వల్లభనేని లక్ష్మీ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఏఎంసీ వైస్ చైర్మన్‌బత్తిన కిషోర్, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, పార్టీ నాయకులు కోమటి విష్ణువర్ధన్, శీలం నరసింహ, బుసనబోయిన ఆంజనేయులు, వల్లభనేని వెంకట్రావు, వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, గడిదేశి సుగుణ, మీగడ నెలబాలుడు, సాయిరాం పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం శుక్రవారం 15వ వార్డు గుడ్‌మెన్ పేట సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 3,645 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.10 కోట్ల 90 లక్షల 29 వేల 313, 2,274 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.7 కోట్ల 80 లక్షల 16 వేల 252, మొత్తం రూ.18 కోట్ల 70 లక్షల 45 వేల 565 లబ్ధి చేకూరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి, కె.విక్టర్‌పాల్, వార్డు ఇన్‌చార్జి మామిళ్ల ఎలీషా, మామిళ్ల రాజేష్, సురేఖ, నాని తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

కలిదిండి: మండలంలోని వెంకటాపురం సచివాలయం పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావుపార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి, ఇంటింట ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, జెడ్పీటీసీ బోర్రా సత్యవతి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, సర్పంచ్లు మసిముక్కల మారుతీ ప్రసన్న, ద్రోణాద్రి నాగలక్ష్మి, తిరుమలసేట్టి జ్యోతి, అనపర్తి వడ్డీకాసులు, పీఏపీఎస్ అధ్యక్షుడు వడ్లాని పార్థసారథి, మసిముక్కుల వెంకటేశ్వరరావు, కరేటి భాస్కర్, నంబూరి బాబి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక సచివాలయం 5 పరిధిలోని యువ క్రీడాకారులకు శుక్రవారం ఎమ్మెల్యే క్రీడాకిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా కారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించడంజరుగుతోందన్నారు. తొలుత సచివాలయ స్థాయిలో అనంతరం మండల స్థాయిలో పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో 20 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి ఝాన్సీ రాణి, నియోజకవర్గ గేమ్స్ ఇన్‌ఛార్జి అప్పికట్ల జవహర్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవిరెడ్డి ఆనంద్‌రెడ్డి, ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్న కుమారి, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్‌లు కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాల పరిశీలన



కళాశాల యాజమాన్యానికి నివేదికను అందజేస్తున్న బృందం సభ్యులు

గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలను నేషనల్ అసెస్మెంట్ అండ్ ఎక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం పరిశీలించింది. రెండు రోజులపాటు జరిగిన ఈ పరిశీలనలో కళాశాల సదుపాయాలు అకడమిక్స్, స్టాఫ్ అర్హతలు, ప్రయోగశాలలు, ప్లేస్‌మెంట్స్, వివిధ విభాగాల కమిటీలు, పూర్వ విద్యార్థుల సమాఖ్య, లైబ్రరీ, సెమినార్ హాల్, ఈ–క్లాస్‌రూమ్, ప్లే గ్రౌండ్, పరీక్షల నిర్వాహణ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఎన్ఎస్ఎస్, ఆడిటోరియం క్యాంటిన్, ఇతర సదుపాయాలను పరిశీలించిన అనంతరం శుక్రవారం నివేదికను కళాశాల అందజేశారు. త్వరలోనే కళాశాల గ్రేడ్ నిర్ణయిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాక్ బృందం చైర్మన్ ప్రొఫెసర్ సిబారామ్ ఖార, సభ్యులు ప్రొఫెసర్ సుగుమార్, ప్రొఫెసర్ అరుణ్‌కుమార్ ద్వివేది, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

పామర్రు: అంతర జిల్లాల పాలిటెక్నిక్ బాలికల క్రీడల పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని టీకేఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తమ్మా భాస్కరరెడ్డి తెలిపారు. స్థానిక టీకేఆర్ పాలిటెక్నికల్ కళాశాలలో విజేతలైన విద్యార్థినులను శుక్రవారం అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 12,13,14 తేదీల్లో నందిగామలోని మహిళా పాలిటెక్నికల్ కళాశాలలో నిర్వహించిన అంతర్‌జిల్లా పాలిటెక్నిక్ బాలికల క్రీడల పోటీల్లో విద్యార్థినులు షటిల్, బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో జె.అనూష ప్రథమ స్థానం, డబుల్స్ విభాగంలో అనూష, ఎం.నాగేశ్వరి జోడికి ప్రథమ స్థానం దక్కిందన్నారు. లాంగ్ జంప్ విభాగంలో ఎస్.వర్షితకు ప్రథమ స్థానం, 100 మీటర్ల పరుగు పందెంలో కె.కావ్య తృతీయ స్థానం సాధించారని తెలిపారు. ప్రతిభచూపిన విద్యార్థినులను ప్రిన్సిపాల్, కళాశాల యాజమాన్యం, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆనందోత్సాహాలతో సెమీక్రిస్మస్

పాల్గొన్న న్యాయమూర్తులు

గుడివాడ టౌన్: ది గుడివాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు స్థానిక కోర్టుల ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, గవర్నమెంట్ ప్లీడర్లు, న్యాయవాద గుమస్తాలు, కోర్టు ఉద్యోగులు కుటుంబ సభ్యులతో పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత క్రిస్మస్ సూచికగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు ఏసు క్రీస్తు జననం దాని పరమార్థం వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం, సీనియర్ సివిల్ జడ్జి ఎ.పూర్ణిమ, జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి కె.నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు సీహెచ్ కుటుంబరావు, కార్యదర్శి సీహెచ్ వెంకట రమణ, మాజీ అధ్యక్షుడు గంటా రమేష్ మనోహర్, నీలం బెంజిమెన్, సీహెచ్ రాజేంద్రప్రసాద్, న్యాయవాదులు కేపీ గీత, సీహెచ్ రాజశేఖర్, రఫీ, కమలామృతం, ఆర్.రవికుమార్, కేవీ ప్రకాష్, ఎన్‌వీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ కోర్టుల ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ కేక్ కట్‌చేస్తున్న న్యాయమూర్తులు

పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

తోట్లవల్లూరు: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువలేమని వాసవీక్లబ్ అధ్యక్షుడు తమ్మన ఉమామహేశ్వరరావు తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యాన శ్రీరాములు వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాలకు ఉమామహేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొత్త శేష శ్రీనివాసరావు, వాసవీ ఆలయ చైర్మన్ తాడికొండ ఉదయ సూర్య సుధాకరరావు, మాజీ చైర్మన్ తాడికొండ కృష్ణకుమార్, ఆయా సంఘాల ప్రతినిధులు తాడికొండ బాలాజీ, నున్న కిరణ్, తమ్మన సుబ్బారావు, తాడికొండ సందీప్, తదితరులు పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో నివాళులర్పిస్తున్న ఉమామహేశ్వరరావు, తదితరులు



గుడివాడలో శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

గుడివాడ టౌన్: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి శుక్రవారం జరిగింది. స్థానిక వాసవీచౌక్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణా సమితి అధ్యక్షుడు పోకూరి మోహనరావు, కార్యదర్శి తిరివీధి శ్రీరాములు, కోశాధికారి పేర్ల వెంకట సుబ్బారావు, ఆర్యవైశ్య ప్రముఖులు కొనకళ్ల సీతయ్య, శ్యాము, వెంకట సుబ్బారావు, చిన్నం గాంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి

పామర్రు: నేటి యువత జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పేర్కొన్నారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం శ్రీపొట్టి రాములు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశాభ్యున్నతికి పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ వనితాక్లబ్ ఆధ్వర్యంలో వత్తుమిల్లి శేషగిరిరావు సీతామహాలక్ష్మి దంపతుల సౌజన్యంలో పేదవృద్ధులకు దుప్పట్లు, పళ్లు, మిఠాయిలను పంచిపెట్టారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు చిన్నం ఆదినారాయణమూర్తి, సెక్రటరీ ఊటుకూరి నాగ వెంకట హనుమ పిచ్చేశ్వరరావు, ట్రెజరర్ కంచర్ల వీర జనార్ధన్, వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు మండా కమలాకరనాథ్, సంఘ సభ్యులు బొగ్గరపు సాయిబాబు, వత్తుమిల్లి వీరాంజనేయప్రసాద్, పరిసా వెంకటనాంచారయ్య, కొత్త శివమాను పుల్లారావు, తాళ్లూరి నరేష్, ఘంటసాల సాయి రాం, ఘంటసాల భరతుడు పాల్గొన్నారు.



పామర్రులో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

కలిదిండి: పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తిపరుడని, ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణం త్యాగం చేసిన కారణజన్ముడని కోరుకొల్లు గ్రంథాలయాధికారి రాఘవులు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు సొసైటీలు సేవలందించాలి



సొసైటీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న రామకృష్ణ

ముదినేపల్లి రూరల్ : వ్యవసాయశాఖ పరపతి సంఘాలు రైతులకు ఘనసీయమైన సేవలందించేందుకు కృషి చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కోరారు. మండలంలోని వైవాక సొసైటీకి అధ్యక్షుడిగా నీలపాల రామకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ సొసైటీలు రైతులకు సులభతరంగా రుణాలు అందించడంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. అధ్యక్షుడు రామకృష్ణను శాలువాలు, పూలమాలలతో ఎంపీపీతో పాటు వైఎస్సార్ సీపీ నేతలు సత్కరించి అభినందించారు. సర్పంచ్ నున్న పద్మావతి, కలిదిండి మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ బత్తిన కిషోర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు పైడిపాటి వెంకటరమణ, డైరెక్టర్లు లేళ్ళ వీరవెంకట్రావు, నగుళ్ళ రంగారావు, సీఈవో రామాంజనేయులు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నగుళ్ళ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కోమటి విష్ణువర్ధన్, నేతల ప్రవీణ్, దొడ్డాకుల చంద్రమోహన్, పూర్ణచంద్రరావు, ఆకునూరి ఈశ్వరనారాయణ, నగుళ్ళ రామాంజనేయులు పాల్గొన్నారు.

23న నటుడు కైకాల విగ్రహావిష్కరణ



ఎంపీ బాలశౌరితో మాట్లాడుతున్న కాపు నాయకులు

గుడివాడ టౌన్: ప్రముఖ సినీ నటుడు, మాజీ బందరు పార్లమెంట్ సభ్యుడు కైకాల సత్యన్నారాయణ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా గుడివాడ కాపు సేవా సమితి, కాపు సంఘం నాయకులు ఎంపీ వల్లభనేని బాలశౌరిని కోరారు. ఈ నెల 23న ఉదయం విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నివాసంలో ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ కైకాల సత్యన్నారాయణ కళామందిరం వసతుల ఏర్పాట్లు సైతం పూర్తి చేయడానికి కూడా తాను సిద్ధంగా ఉన్నానన్నారు. అందుకు కావలసిన అంచనాలు సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు ఆళ్ల చెన్నకేశవరావు, పొన్నూరు రామకృష్ణ, అడబాల అప్పారావు, వడ్లాని సుధాకర్, నల్లగంచు రాంబాబు, సుంకర గాంధి, కె. రమేష్, ఎ.మల్లేశ్వరరావు, ఎం.సత్యన్నారాయణ, నరహరశెట్టి ప్రసాదు, సీహెచ్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తోట్లవల్లూరు: మండలంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఉయ్యూరు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కృష్ణానాయక్ శుక్రవారం తెలియజేశారు. యాకమూరు, తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, పాములలంక, పెనమకూరు, దేవరపల్లి పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్లలో సాంకేతిక మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.


గ్రామీణ డాక్ సేవకుల సమ్మె

మండవల్లి: కైకలూరు సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామీణ డాక్ సేవకులు, గ్రామీణ తపాల ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం మూడవ రోజు మండవల్లి పోస్టాఫీసు వద్ద సమ్మె నిర్వహించారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫారస్ చేసిన బంచింగ్ అమలు చేయాలని పేర్కొన్నారు. పోస్టాఫీసు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కే రాజ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. జి.లాజరు, కె. నారాయణరావు, జి.ఆంజనేయులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భక్తిభావం నింపిన శతశ్లోక పఠనం

కైకలూరు: భగవద్గీత శతశ్లోకాల పఠనంతో కైకలూరు సత్యసాయి సేవా మందిరం శుక్రవారం మార్మోగింది. హైందవి, తపన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శతశ్లోకాల పుస్తకాలను అందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కృష్ణానందగిరి మాతాజీ, త్యాగరాజు శ్లోకాల అర్థాలను అందరికీ వివరించారు. విద్యార్థులతో పఠనం చేయించారు. హైందవి వ్యవస్థాపకులు మన్నవ అశోక్‌కుమార్, ఏలూరు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కీర్తి వెంకట రామప్రసాద్, సత్యసాయి సేవా సమితి జోనల్ ఇన్‌చార్జి గారపాటి కృష్ణ మోహన్, బొల్లా శ్యామలరాజు గౌడ్, గుర్రం శ్యామ్, సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై విత్తనాలు



కానుకొల్లులో మినుము విత్తనాలు అందజేస్తున్న ఏడీఏ వెంకటమణి, ఏఓ జరీనా

మండవల్లి: మిచాంగ్ తుపాను వల్ల మినుము పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం 80శాతం సబ్సిడీపై మినుము రకం వీబీఎన్–8 విత్తనాలు కానుకొల్లు, అయ్యవారిరుద్రవరం రైతులకు శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులు అందజేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు జి వెంకటమణి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మినుము పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం 80 శాతం సబ్సిడీపై విత్తనాలు అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి షేక్ జరీనా, సర్పంచ్ నాగదాసి థామస్, వైఎస్సార్ సీపీ నాయకుడు అడివి శ్రీనివాసరావు, వీఆర్వో, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల రక్షణ జిల్లా అధ్యక్షురాలిగా సలోమి

కైకలూరు: వరల్డ్ కౌన్సిల్ ఫర్ ఉమెన్ రైట్స్ (డబ్ల్యూసీడబ్ల్యూఆర్) ఏలూరు జిల్లా అధ్యక్షురాలిగా మండవల్లి మండలం చావలిపాడుకి చెందిన దోమతోటి సలోమి నియామితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులను తమిళనాడు ప్రధాన కార్యాలయానికి చెందిన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్.సెల్వగణేషన్ పంపించగా సలోమి శుక్రవారం అందుకున్నారు. నవంబరు 2025 వరకు ఆమె ఈ పదవిలో కొనసాగుతారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

గుడివాడ డివిజన్

99516 02865 (గుడివాడ)
99516 02985 (కైకలూరు)
90105 77706 (పామర్రు)

Office mail : sakshiads@gmail.com